ChimataMusic.com

# రాళ్ళల్లో ఇసకల్లో రాశాము ఇద్దరి పేర్లు..

**చిత్రం: సీతారామ కళ్యాణం (1989)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

లా.. లా.. లలలాల లాలాల.. లలలలలా

లా లా లా.. లలలాల.. లాలలాలలా..

ఊహూహూ ఆహాహ్ ఓహోహో

లాలాలా ఆహాహ్ ఓహోహో..

రాళ్ళల్లో ఇసకల్లో రాశాము ఇద్దరి పేర్లు..

కళ్ళు మూసి చిన్నగా కలిపి చదువుకో..

ఒక్కసారి.. కలలోన తీయగా గురుతు తెచ్చుకో!!

రాళ్ళల్లో ఇసకల్లో రాశాము ఇద్దరి పేర్లు..

కళ్ళు మూసి చిన్నగా కలిపి చదువుకో..

ఒక్కసారి.. కలలోన తీయగా గురుతు తెచ్చుకో!!

**<u>చరణం 1:</u>**

కలలన్ని పంటలై పండెనేమో?? కలిసింది కన్నుల పండగేమో??

చిననాటి స్నేహమే అందమేమో.. అది నేటి అనురాగ బంధమేమో!!

తొలకరి వలపులలో.. పులకించు హృదయాలలో..

తొలకరి వలపులలో.. పులకించు హృదయాలలో..

ఎన్నాళ్ళకీనాడు విన్నాము సన్నాయి మేళాలు??

ఆ మేళతాళాలు మన పెళ్ళి మంత్రాలై వినిపించు వేళలో..

ఎన్నెన్ని భావాలో??

రాళ్ళల్లో ఇసకల్లో రాశాము ఇద్దరి పేర్లు..

కళ్ళు మూసి చిన్నగా కలిపి చదువుకో..

ఒక్కసారి.. కలలోన తీయగా గురుతు తెచ్చుకో!!

**<u>చరణం 2:</u>**

చూశాను ఎన్నడో పరికిణీలో.. వచ్చాయి కొత్తగా సొగసులేవో..

హృదయాన దాచిన పొంగులేవో.. పరువాన పూచెను వన్నెలేవో!!

వన్నెల వానల్లో.. వనరైన జలకాలలో..

వన్నెల వానల్లో.. వనరైన జలకాలలో..

మునగాలి తేలాలి తడవాలి ఆరాలి మోహంలో!!

ఆ మోహదాహాలు మన కంటి పాపల్లో కనిపించు గోములో..

ఎన్నెన్ని కౌగిళ్ళో??

రాళ్ళల్లో ఇసకల్లో రాశాము ఇద్దరి పేర్లు..

కళ్ళు మూసి చిన్నగా కలిపి చదువుకో..

ఒక్కసారి.. కలలోన తీయగా గురుతు తెచ్చుకో!!

లాలలాల లాలలా.. లాలలాలలా

లాలలాల లాలలా.. లాలలాలలా!!